

సారంగాపూర్ : ఎడ్లబండిపై నుంచి ప్రచారం చేస్తున్న నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

# కారు.. ప్రచార జోరు

- నియోజకవర్గాల్లో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- సభలు, సమావేశాలు, రోడ్ షోలతో ముందుకు..
- ఊరూరా జనంతో మమేకం
- ఇంటింటా తిరుగుతూ ఓట్ల అభ్యర్థన
- పలుచోట్ల భారీగా చేరికలు

**బీఆర్ఎస్..** ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నది. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రచారంపై మరింత దృష్టిపెట్టింది. సభలు, సమావేశాలతో ప్రజలకు చేరువైన పార్టీ.., ఇంటింటా ప్రచారంతో దూసుకుపోతున్నది. ఇందులో భాగంగా సోమవారం ఆదిలాబాద్ రూరల్ మండలం కట్‌కంటి, అసోద, రాములుగూడ, మత్తడిగూడ, చించూఘాట్, లింగుగూడ, సల్పలగూడ, భూర్నూర్ గ్రామాల్లో ఆదిలాబాద్ నియోజకవర్గ అభ్యర్థి జోగు రామన్న.., ఇచ్చోడ మండలం కేశవపట్నం, గుండాల, గుండివాగు గ్రామాల్లో బోథ్ అభ్యర్థి జాదవ్ అనిల్.., నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బీరవెల్లి, ప్యారమూర్, వంజర్, సత్యసాయినగర్, తాండ్ర(జీ), వైకుంఠపూర్, కంకెట, మల్లక్‌చించోలి, జెవులి, స్వర్ణ గ్రామాల్లో నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి.., ఖానాపూర్ పట్టణంలోని శాంతినగర్ కాలనీలో నాయకులతో ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముథోల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డిగారి విఠల్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు.

- ఆదిలాబాద్, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ)



ఖానాపూర్ టౌన్ : శాంతినగర్‌లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న జాన్సన్ నాయక్



బోథ్ : కౌఠ(బీ)లో వృద్ధులతో మాట్లాడుతున్న బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్



ఆదిలాబాద్ రూరల్ : కచ్‌కంటిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



ఎదులాపురం : ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదిలాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, వార్డు ఇన్‌చార్జి గంగారెడ్డి



ముథోల్ : రోడ్ షోలో మాట్లాడుతున్న ముథోల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గడ్డిగారి విఠల్ రెడ్డి



ఇచ్చోడ : గుడిహత్నూర్ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



జైనథ్ : గిమ్మలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



ఉట్నూర్ రూరల్ : వేణునగర్‌లో..

ముథోల్ : రోడ్ షోలో నృత్యం చేస్తున్న కార్యకర్తలు





భైంసా టౌన్ : మాటేగాం వద్ద భారీ బైక్ ర్యాలీ..